క్లుప్తంగా

14న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 14న ఉదయం కంప్యూటర్ ఆపరేటర్ పోస్టునకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించను న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. సుబ్బలక్షుమ్మ తెలిపారు. కళాశాల పరీక్షల విభాగంలో పని చేసేందుకు డిగ్రీతో పాటు కంప్యూటర్స్ అను భవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు అర్హతల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈఓ



కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ దేవరాజు

పెండ్లిమర్రి : మండలంలోని ఇసుకపల్లె, జీసీపల్లె హైస్కూల్‌లు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం డీఈఓ సీ దేవరాజు తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీ లించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న రాగి జావాకు సంబంధించిన ప్యాకెట్లను పరిశీలిం చారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమం లో ఎంఈఓ సుజాత, హెచ్‌ఎంలు, ఎస్‌ఓ పాల్గొన్నారు.

హాకీ పోటీల్లో క్రీడాపాఠశాల విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారిణులను అభినందిస్తున్న ప్రత్యేకాధికారి

కడప స్పోర్ట్స్ : అనంతపురంలోని ఆర్‌డీటీలో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన 11వ ఏపీ హాకీ సబ్‌జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో వైఎస్‌ఆర్ క్రీడాపాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో క్రీడా పాఠశాల విద్యార్థినులు టి. శ్రీవిద్య, కె.ఉషశ్రీ, టి.కావ్య, జి. నందిని, పి.వైష్ణవి చక్కటి ప్రతిభ కనబరిచారు. వీరిని క్రీడాపాఠశాల ప్రత్యేకా ధికారి ఎస్. బాషామోహిద్దీన్ అభినందిం చారు. హాకీ శిక్షకుడు కె. ఖాదర్‌బాషా తదిత రులు పాల్గొన్నారు.

పెన్షనర్ల డిమాండ్లను నెరవేర్చాలి



డీటీఓకు వినతిపత్రమిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

కడప ఎడ్యుకేషన్ : పెన్షనర్ల డిమాండ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కడప జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తినా యుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారంతా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్, సబ్ ట్రెజరీ ఆఫీసర్, కడప ఆర్‌డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ సెక్రటరీ బాలయల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అపూర్వసుందరి, చెంచురెడ్డి, ఉమామహేశ్వర్, సుబ్బరాయుడు, జాయింట్ సెక్రటరీలు బాలసుబ్రమణ్యం, సుభహాన్, గౌడ్, రవీంద్రబాబురావు, యల్లారెడ్డి, వాసుదే వరెడ్డి, రెడ్డెయ్య, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో విద్యార్థిని ప్రతిభ



మహబూబ్ చాంద్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఈనెల 8న నిర్వహించిన వైవీయూ అంతర్ కళాశాలల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కడప ఎస్‌కే ఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్. మహబూబ్‌చాంద్ ప్రథమస్థానం పొందింది. 64 కేజీల మహిళల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్ట్రాం గ్ ఉమన్ అవార్డు పొందడంపై కళాశాల ప్రిన్సి పాల్ డా. పి. సుబ్బలక్షుమ్మ సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్‌ఆర్ క్రీడాపాఠశాల పూర్వ విద్యా ర్థిని అయిన ఈమె గతంలో పలు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిం ది. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మదన్‌మోహన్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు డా. జి. విజయల క్ష్మీదేవి, డా. పి.శచీదేవి, డా. శ్రీరాములురెడ్డి తదితరులు అభినందించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలి
- ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె. సురేష్ బాబు తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులతో నిర్వహిం చిన సమావేశంలో వారు మాట్లాడారు. 11వ తేదికి ప్రచారం ముగుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లలో ప్రచారాలను ముమ్మరం చేయాలని, పట్టభద్రులందరినీ గుర్తించి ఓటింగ్‌కు తీసుకురా వడానికి కృషి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలిచేలా శక్తివంచన లేకుండా శ్రమించాలన్నారు. ఏయే డివిజన్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, వారి ఫోన్ నంబర్లు సేకరించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మాసీమ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు అహ్మద్‌బాషా, జమాల్‌వలీ, ఎస్. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, చిత్రంలో మేయర్ సురేష్ బాబు

ప్రచారం ముమ్మరం చేసిన కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎం వీ రామచంద్రారెడ్డిలను గెలిపించాలని 23వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి అన్నారు. గురు వారం నాగరాజుపేటలో వారు పట్టభద్రులు, ఉపా ధ్యాయుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు అందజేసి మొదటి ప్రాధాన్యత ఓట్లను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మీనా రాయణ, మహిళా నేతలు టీపీ వెంకట సుబ్బమ్మ, బం డి మరియలు, జ్యోతి, సాబీరాపాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కాలనీలో..

20వ డివిజన్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీ నగర్, ప్రకాష్ నగర్‌లలో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో..

కడప వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్లు బం గారు నాగయ్య యాదవ్, పి. సంపత్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డులోని ఉద్యో గులు, పట్టభద్రులకు కరపత్రాలు పంచి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు.



నాగరాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న 23వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి



కడప వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రచారం చేస్తున్న డైరెక్టర్లు బంగారు నాగయ్య, పి. సంపత్ కుమార్

పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాలి

స్టెప్ సీఈఓ సాయి గ్రేస్

కడప ఎడ్యుకేషన్ : నేటి పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడలవైపు కూడా ప్రోత్సహించాలని స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ సూచించారు. కడప నాగార్జున మోడల్‌స్కూల్లో గురువారం స్పోర్ట్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాల న్నారు. నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్, డైరె క్టర్ శివశంకర్‌రెడ్డి, శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచడానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్స్, వ్యాయామ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ డే వేడుకలను ప్రారంభిస్తున్న స్టెప్ సీఈఓ సాయి గ్రేస్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళా పక్షపాతి

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి ఎంకే రత్నకుమారి అన్నారు. గురువారం సాయంత్రం రాజారెడ్డి వీధిలోని తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరుమీదే ఇస్తున్నారని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో మహిళలపై ఎన్నిదా డులు జరిగినా, అఘాయిత్యాలు జరిగినా పట్టించు కోలేదన్నారు. రాయలసీమ జోన్‌లో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

జూదరుల అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని ఒక కల్యాణమండపం సమీపంలో పేకాట ఆడుతున్న 29 మందిని బుధవారం అర్ధ రాత్రి అరెస్ట్ చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలి పారు. వారి వద్ద నుంచి రూ. 1.24 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు వారిపై కేసు చేసి నట్లు పోలీసులు చెప్పారు.

ప్రతి విద్యార్థి బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలి

మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో విద్యార్థులకు రక్త పరీక్షలు

కడప ఎడ్యుకేషన్ : ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూపు తెలుసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ప్రధానోపాధ్యాయురాలు నాగమణి సూచించారు. గురువారం కడప మున్సి పల్ హైస్కూల్ మెయిన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నాగమణి మాట్లాడుతూ అత్యవసర పరిస్థి తుల్లో రక్తం అవసరం ఉన్నప్పుడు మీ రక్త గ్రూపు గురించి తెలుసుకుని ఉండాలన్నారు. అనంతరం పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థులకు వారు రక్త పరీక్షలను చేసి వారి గ్రూపును తెలియచేశారు. రెడ్ క్రాస్ ల్యాబ్ టెక్నీషియన్లు స్వరూపరాణి, గీతాదరేశ్వర్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి రక్త పరీక్ష చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది

మొల్ల రామాయణం నవరస భరితం

కడప కల్చరల్ : మహా కవయిత్రి గోపవరం మొల్ల మాంబ రచించిన రామాయణం నవరస భరితమై నదని మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు అన్నారు. మొల్ల సాహితీజయంతి వారోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యో గుల సంఘం కార్యాలయంలో జరిగిన సభకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హను మంతుడు సముద్రాన్ని దాటడంలో వీరరసం, లం కా దహనంలో బీభత్సం, వానరుల మధువన చేష్టలలో హాస్యం, వీభీషణుని శరణాగతిలో భక్తి, సీతా వియోగంలో కరుణ, రామరావణ యుద్ధంలో రౌద్రం తదితర నవరసాలు మొల్లమ్మ రామాయ ణంలో పలుచోట్ల దర్శనమిస్తాయన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి రామ్మూర్తినాయుడు, సాహితీపీఠం ఉపాధ్య క్షులు పెండ్లిమర్రి మల్లయ్య, మరికొందరు సభ్యులు కూడా ప్రసంగించారు. తొలుత మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.విశ్రాంత ఉద్యో గులు సుబ్బరాయుడు, నరేష్, చంద్రశేఖర్ తదిత రులు పాల్గొన్నారు.



మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం


నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్ల వివరాలు

మండలం పేరు	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
కమలాపురం	1531	59
వల్లూరు	751	21
చెన్నూరు	1101	67
సీకే దిన్నె	1798	121
పెండ్లిమర్రి	1168	28
వీఎన్ పల్లె	877	45
మొత్తం	7226	341

కమలాపురం : ఈనెల 13వ తేదీన జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఓటర్లందరికి రెవెన్యూ అధికారులు ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేం దుకు అవసరమైన అన్ని వసతులు పూర్తి చేసినట్లు మం డల తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు.

వైఎస్సార్ సీపీ తరపున పట్టభద్రుల అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థిగా రామచంద్రారెడ్డి పోటీలో నిలవగా టీడీపీ తరపున గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి బరిలో నిలిచారు.

అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం



కమలాపురం మండలంలో పట్ట భద్రులకు రెండు పోలింగ్ కేం ద్రాలు, ఉపాధ్యాయులకు ఒక కేంద్రం ఏర్పాటు చేశాం. ఈ మూడు కేంద్రాలు ఒకే ప్రాం గణంలో ఏర్పాటు చేశాం. 13వ తేదీ ఉదయం 8 గం టల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తాం. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– నారాయణరెడ్డి, మండల తహసీల్దార్, కమలాపురం.

ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

వల్లూరు : బాలికలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన జాగ్రత్తలను పాటించాల్సిన అవ సరం వుందని కమలాపురం ఎస్‌బీఐ మేనేజర్ విజ యలక్ష్మి తెలిపారు. వల్లూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో గురు వారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇం దులో భాగంగా విద్యాలయంలో చదువుతున్న 120 మంది బాలికలకు సీఎస్‌ఆర్ యాక్టివిటీ కింద ఎస్‌బీఐ బ్రాంచ్ ద్వారా రీ యూజబుల్ హై క్వాలిటీ శానిటరీ న్యాప్‌కిన్స్‌ను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సరైన పౌష్టికాహా రాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరి రక్షించు కోవచ్చునన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంఈఓ లిల్లెమ్మ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్య విద్యపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉం దని, యుక్త వయసులో సరైన జాగ్రత్తలను తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీము న్నీసా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌బీఐ మేనేజర్ విజయలక్ష్మి

గిరి ప్రదక్షిణతో పుష్పగిరిలో సందడి

కడప కల్చరల్ : గిరి ప్రదక్షిణ కారణంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పుష్పగిరిలో సందడి పెరిగిం దని పుష్పగిరి ధర్మ పరిరక్షణ సేన ప్రతినిధి, భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ జీవితకాల సభ్యులు సట్టి భారవి పేర్కొన్నారు. గురువారం ఆయన ఎర్రముక్కపల్లెలోని తన కార్యాలయంలో సంస్థ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పుష్పగిరిలో మార్చి 1న నిర్వహించిన గిరి ప్రదక్షిణ విజయవంతం కావడం జిల్లా ధార్మిక వేత్తలకు సం తోషాన్ని ఇచ్చిందన్నారు. ఇకపై ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి విడత తాము జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితితో కలిసి పీఠాధిపతి సహకారంతో ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అల్పాహారం, మంచినీటి సౌకర్యం కల్పిం చనున్నామన్నారు. భాస్కర వరప్రసాద్, ఎంఎస్ గాంధీ, సునీల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేవదాయ భూములపై తహసీల్దార్‌కు వినతి

వల్లూరు : మండలంలోని పలు గ్రామాలలో వున్న దేవాదాయ శాఖ భూముల గురించి దేవాదాయ ధర్మాదాయ శాఖ వల్లూరు మండల ఇన్‌చార్జి, కడప సమూహ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి ఏ శ్రీనివాసులు తహసీల్దార్ అమరేశ్వరికి గురువారం వినతిపత్రాన్ని అందచేశారు. మండలంలోని గోటూరు, అంబవరం, పెద్దపుత్త, కోదండరామా పురం, కోట్లూరు, కుమారునిపల్లె, లేబాక, తప్పెట్ల, పైడికాలువ, వల్లూరు తదితర గ్రామాల పరిధిలో వున్న దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల వివరాలను ఆయన తహసీల్దార్‌కు అందజేశారు. ఈ భూములకు సంబంధించి జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద రీ సర్వే చేయాలని, సర్వే చేసే సమయంలో తమ శాఖకు సమాచార ఇస్తే తాము హాజరవుతామని ఆయన తహసీల్దార్‌కు తెలిపారు.

పోలీసుల కౌన్సెలింగ్



యువకులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ సయ్యద్ హాసం

కడప అర్బన్ : ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెడు నడత కలిగిన పలువురు యువకులకు కౌన్సె లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సయ్యద్ హాసం, ఎస్ఐ జయరాముడులు మాట్లా డుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

నేడు వాహనాల వేలం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టు బడిన వాహనాలను శుక్రవారం బహిరంగ వేలం వేయనున్నట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెబ్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని వైఎంఆర్ కాలనీలోని ఓంశాం తి భవన్ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి హేమ బెహన్‌జీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినో త్సవం నేపథ్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తూ సేవలు అం దిస్తున్నారని తెలిపారు. డాక్టర్ ఎం.వరలక్ష్మి, ఐవోప మహిళా విభాగం అధ్యక్షురాలు మిట్టా భాగ్యలక్ష్మి, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి లను సన్మానించారు. కార్యక్రమంలో శివలక్ష్మి బెహ న్‌జీ, ఓంశాంతిలు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నిక

మైదుకూరు : మైదుకూరు రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. సహకార శాఖ అధికారి బీపీ సుగుణ ఆధ్వర్యం లో జరిగిన ఎన్నికల్లో ఆ సంఘం అధ్యక్షుడిగా ఆదాం సాహెబ్‌గారి యాకూబ్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా ఎ.అబ్దుల్ రెహమాన్ ఎన్నికయ్యారు. మరో 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి సహకార శాఖ అధికారి సుగుణ ధ్రువపత్రాలను అందజేశారు.

వినతులు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్

కడప కార్పొరేషన్ : జిల్లా పర్యటనలో భాగంగా కడప నగరంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృ హానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మెన్ విక్టర్ ప్రసాద్‌కు ఘన స్వాగతం లభించింది. వైఎస్సా ర్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్ ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అం దజేసి స్వాగతం పలికారు. అనంతరం విక్టర్ ప్రసాద్ ఆర్టీసీ కూడలిలోని డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న కమిషన్ చైర్మెన్‌కు పలువురు మహిళలు అర్జీలు సమర్పిం చారు. ఎన్నికల కోడ్ పూర్తయిన వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు. వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం . జాషువా, ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు ఇ. చైతన్య, 1వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. చెన్నయ్య, శ్యాంసన్, బండి రమణ, లారెన్స్, సీహెచ్ సునీల్, పి. శివ, మనోజ్, రత్నకుమారి, జ్యోతి, రాజామణి పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మెన్ విక్టర్ ప్రసాద్

వసతి గృహాన్ని సందర్శించిన జడ్జి

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం జెడ్పీ హాల్ సమీపంలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రట రీ, సీనియర్ సివిల్ జడ్జి కవిత సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. అనాథలు, అభా గ్యులు, ఇంటి వసతి లేక బహిరంగ ప్రదేశాల్లో నివ సించేవారితో పాటు పలు ఇబ్బందులు పడేవారి కోసం ప్రభుత్వం ఉచిత నిరాశ్రయుల వసతి గృ హాలు ఏర్పాటు చేసిందన్నారు. వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. అలాగే అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసి సీనియర్ సిటిజన్లు టోల్ ఫ్రీ నెంబరు 14567పై అవగాహన కలిగించారు. ఉచిత న్యాయ సహాయంతోపాటు ఇతర సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆమె సూచించారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కవిత

12న బలిజలకు ఉచిత వివాహ పరిచయ వేదిక

ప్రొద్దుటూరు కల్చరల్ : పెన్నానదీ తీరంలోని బలిజ కళ్యాణ మండపంలో ఈనెల 12న ఆదివారం ఉదయం 10 గంటలకు జీవీఆర్ ఉచిత బలిజకుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు నిర్వా హకుడు అల్లం చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జీవీఆర్ వివాహ ఉచిత పరిచయ వేది కను 10 చోట్ల నిర్వహించి 300 మందికి వివాహం చేశామన్నారు. వివాహం కాని బలిజ వధూవరులు, వారి తల్లిదండ్రులు ఈ వేదికలో పాల్గొనాలని కోరారు. ఆసక్తి గల వారు తమ బయోడేటా, పాస్ పోర్టు సైజు ఫొటోతో హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9989046339 సెల్‌నంబర్‌కు సంప్రదిం చాలని కోరారు. సమావేశంలో బలిజ సంఘీయులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, గురప్ప, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

బద్వేలు అర్బన్ : గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వ ల్లి తెలిపారు. గురువారం తొట్టిగారిపల్లె పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలో జరుగు తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం గురించి వైద్యులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం ఎస్ఎంఏ కార్యక్రమం ద్వారా గర్భిణులకు ఎప్పటిక ప్పుడు వైద్యపరీక్షలు అందిస్తూ తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రసవ సమయం ముందుగానే తెలియజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కోటవీధి, సురేంద్రనగర్, గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి జాతీయ ఆరోగ్య కార్యక్రమంలోని చికిత్సలు ఎలా అమలవుతున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు /జోత్స్నస్వర్ణలత, వినయ్ కుమార్, సౌమ్య, జియావుల్లా, హెల్త్‌ఎడ్యుకేటర్ వెం గయ్య, సూపర్‌వైజర్ వెంకటమ్మ, సీహెచ్‌ఓలు, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వల్లి

గర్భిణులకు వైద్య పరీక్షలు

దువ్వూరు : దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధాన మంత్రి మాతృత్వ యోజన పథకంలో భాగంగా గర్భిణులకు డాక్టర్లు సురేష్ బాబు, సమీర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుం డా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. రక్త పరీ క్షలు చేయించుకుని హిమోగ్లోబిన్ తక్కువ ఉంటే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవాలని చెప్పారు. కష్టతరమైన కాన్పులను ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

చాపాడు : గర్భిణులు క్రమం తప్పకుండా పౌష్టికా హారం తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని గర్భిణులు సురక్షితమైన ప్రసవాలు అయ్యేందుకు ప్రభుత్వం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు చేస్తామ న్నారు. ప్రతి నెలా నిర్వహించే వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని తగిన సూచనలు పాటిం చాలన్నారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేశారు.